ఎన్నాళ్లీ ట్రాఫిక్ ఇక్కట్లు..

- ఖానాపూర్‌లో అసంపూర్తి రోడ్డు పనులు
- రాకపోకలకు ప్రజల ఇబ్బంది
- ప్రధాన కూడళ్లలో సిగ్నలింగ్ వ్యవస్థ కరువు
- పట్టించుకోని అధికారులు


జగన్నాథ్‌రావు చౌరస్తాలో డివైడర్‌ను ఢీకొట్టిన కారు (ఫైల్)


డివైడర్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు


గుంతలమయంగా ప్రధాన రోడ్డు

ఖానాపూర్: పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రోడ్డు వైడింగ్ (విస్తరణ), డివైడర్, లైటింగ్ పనులు ఇప్పటికీ కాకపోవడంతో ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు వైడింగ్ పనులు పూర్తి చేయకుండానే.. డివైడర్, సెంట్రల్ లైటింగ్ చేపట్టారు. దీంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రజలకు ప్రయాణం నరకంగా మారింది. తర్వాత అసెంబ్లీ ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి పనులు చేయలేదు. అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా.. ఇప్పటికీ రోడ్డు విస్తరణ పనుల్లో అడుగు ముందుకు పడనే లేదు.

మూడేళ్ల కిందట రూ.15 కోట్లతో పనులు..

పట్టణంలోని సాయిబాబా ఆలయం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు వైడింగ్ పనులు చేపట్టేందుకు రూ.15 కోట్లు మంజూరు చేశారు. 2022 ఏప్రిల్‌లో పనులు ప్రారంభించారు. సాయిబాబా ఆలయం నుంచి తిమ్మాపూర్ ఎస్‌బీఐ బ్యాంకు వరకు మాత్రమే పనులు పూర్తిచేశారు. కనీసం 50శాతం పనులు కూడా సక్రమంగా చేయలేదు. ఇప్పటివరకు రూ.5 కోట్ల మేర పనులు పూర్తయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇంకా మరో రూ.10 కోట్ల మేర నిధులతో పనులు చేయాల్సి ఉంది. దీనికి తోడు డివైడర్ పనులు అసంపూర్తిగానే ఉన్నా యి.

తరచుగా ప్రమాదాలు..

రోజురోజుకూ వాహనాలు, ప్రజల సంఖ్య పెరుగుతుండటం, ఎక్కడపడితే అక్కడ యూటర్న్‌లు, వాహనదారులు నిబంధనలు పాటించకపోవడంతో ఈ రోడ్డు పరిధిలో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. పట్టణంలో ప్రధానంగా జగన్నాథ్‌రావు చౌరస్తా ఎన్టీఆర్ చౌరస్తా, కుమురం భీం చౌరస్తా వంటి ప్రాంతాలు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. గతంలో పట్టణంలోని పద్మావతి నగర్‌కు చెందిన ఒకరు పోస్టాఫీసు వద్ద డివైడర్‌ను ఢీకొని మృతి చెందారు. జగన్నాథ్‌రావు చౌరస్తాలోని డివైడర్‌ను పలువురు ఢీకొని గాయపడ్డారు.

నాణ్యత లోపం..

ఇప్పటివరకు సాయిబాబా ఆలయం నుంచి తిమ్మాపూర్ ఎస్‌బీఐ వరకు చేసిన రోడ్డు పనులు నాణ్యతలోపంతో దర్శనమిస్తున్నాయి. గతంలో వర్షం కురుస్తుండగానే పనులు అస్తవ్యస్తంగా చేపట్టారు. చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిలుస్తోంది. డ్రెయినేజీ వ్యవస్థ సైతం సరిగా లేదు.

సిగ్నల్ వ్యవస్థ లేక ఇక్కట్లు..

పట్టణంలో ప్రమాదాల కట్టడికి సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. జగన్నాథ్‌రావు చౌరస్తాలో మెట్‌పల్లి, నిర్మల్–ఖా నాపూర్ వెళ్లే కూడలి కావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఎన్టీఆర్ చౌరస్తాలో ఖానాపూర్–నిర్మల్, కడెం–మంచిర్యాల వెళ్లే మార్గం కావడంతో ఇక్కడ సైతం సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సి ఉంది. కుమురంభీం చౌరస్తాలో కడెం–మంచిర్యాల, ఖానాపూర్–నిర్మల్ వెళ్లే త్రిముఖ కూడలి ఉండడంతోపాటు ప్రధానంగా నిర్మల్, ఖానా పూర్ హైవే అనుసంధానమై రాకపోకలు పెరిగాయి.

అధికారులు స్పందించాలి..

అప్పటికే నరకంగా ఉన్న రోడ్డు కొంత పూర్తయినా.. రెండేళ్లుగా మిగతా పనులు ముందుకు సాగని దుస్థితి నెలకొంది. అధికారులు, పాలకులు స్పందించి రోడ్డు వైడింగ్ పనులు పూర్తి చేయాలని వేడుకుంటున్నారు.

ఆదేశాలు రాగానే పనులు..



ఎమ్మెల్యే బొజ్జు ఆదేశాల మేరకు మిగిలిన రోడ్డు వైడింగ్ పనులు త్వరలో చేపడుతాం. ప్రస్తుతం ప్రజలు ఇబ్బంది పడకుండా తాత్కాలికంగా మరమ్మతులు చేయిస్తాం. కోర్టు, ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే మిగతా పనులు ప్రారంభిస్తాం.

– సుందర్‌సింగ్, మున్సిపల్ కమిషనర్

పనులు నిలిపివేశారు..



పట్టణ పరిధిలో రోడ్డు వైడింగ్ పనులు చేపట్టకుండా మధ్యలోనే నిలిపివేశారు. దీంతో రోడ్లు ఇరుకుగా మారి వాహనాలు డివైడర్లను ఢీకొంటున్నారు. పనులు పూర్తి చేసి 100 ఫీట్ల రోడ్డుగా తీర్చిదిద్దేతే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

– మనోజ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు, ఖానాపూర్

ఇళ్ల నిర్మాణం పరిశీలన


విఠాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో వనజ

కుంటాల: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో అల్లాడి వనజ సూచించారు. మంగళవారం మండలంలోని విఠాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. స్లాబ్ వేసిన బిల్లులు రాలేదని లబ్ధిదారులు పేర్కొనగా మంజూరయ్యేలా చూస్తానన్నారు. అనంతరం పెంచికల్‌పాడ్, వెంకూర్ గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఎంపీవో ఎంఏ రహీంఖాన్, ఏపీవో గట్టుపల్లి నవీన్, కార్యదర్శులు సారిక, ఉత్తం, అరుణ తదితరులు పాల్గొన్నారు.

'నేటి బంద్‌కు సహకరించాలి'

తానూరు(ముధోల్): ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వసతులు కల్పించడం, పోస్టులు భర్తీ చేయడం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం విద్యార్థి, వామపక్షాలు సంఘాల నాయకులు ఇచ్చిన బంద్‌ను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. మంగళవారం ముధోల్‌లో బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురుకులాలు, హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని పేర్కొన్నారు. జిల్లా నాయకులు లంబాడి రాజారాం, నితిన్, ఉదయ్ నిఖిల్, నాయకులు తదితరులున్నారు.

ప్రహరీ పనులు ప్రారంభం

ఖానాపూర్: రూ.10 లక్షలతో చేపట్టే పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రహరీ నిర్మాణం కోసం మంగళవారం బస్టాండ్ ఆవరణలోని పలు చెట్లను తొలగించారు. ఆర్టీసీ డిప్యూటీ ఈఈ అంజనేయులు, ఏఈలు సురేశ్, సాయికుమార్ కొలతలు, హద్దులను పరిశీలించారు. బక్కశెట్టి లక్ష్మణ్, ఆర్టీసీ కంట్రోలర్ పోశెట్టి తదితరులున్నారు.

క్లుప్తంగా

మైక్‌సెట్ విరాళం


మైక్‌సెట్ అందిస్తున్న పూర్వవిద్యార్థులు

లోకేశ్వరం: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997–98లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆ పాఠశాల హెచ్‌ఎం సుధార్‌సింగ్‌కు రూ.15 వేల విలువైన మైక్‌సెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, పూర్వవిద్యార్థులు భోజన్న, మురళీ, విఠల్, ప్రవీణ్‌రావు ఉన్నారు.

పోలీస్ ప్రజావాణి వాయిదా

భైంసాటౌన్: పట్టణంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే ప్రజావాణి వాయిదా వేసినట్లు ఎస్పీ జానకీ షర్మిల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భైంసా డివిజన్‌లోని ఫిర్యాదుదారులు గమనించి సహకరించాలని కోరారు.

యూజీసీ నెట్‌లో ప్రతిభ


శ్రీచరణ్

ఖానాపూర్: దేశవ్యాప్తంగా నిర్వహించిన యూజీసీ నెట్ పరీక్షలో ఖానాపూర్‌కు చెందిన శ్రీచరణ్ ప్రతిభ కనబర్చి పీహెచ్‌డీ చేసేందుకు అర్హత సాధించాడు. పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన తునికి శ్రీచరణ్ ఎంసీఏ విభాగం కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ సబ్జెక్టులో 142 మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా శ్రీచరణ్‌ను పలువురు అభినందించారు.

కేటీఆర్‌ను కలిసిన నాయకుడు

భైంసాటౌన్: హైదరాబాద్‌లోని తన నివాసంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిప్పెర కృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్‌ఎస్‌లో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అనుచరుడిగా క్రియాశీలకంగా పనిచేశారు. కొద్దికాలంగా రాజకీయాలకు దూరం ఉంటూ ప్రస్తుతం కేటీఆర్‌ను కలవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

వైద్యఖర్చులకు సాయం

నిర్మల్: నర్సాపూర్(జి) మండలంలోని అర్లి (కె) గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిన ఘటనలో అర్లి(కె) గ్రామస్తుడు శనిగారం సుధాకర్‌కు గాయాలయ్యాయి. వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన యువసేన యూత్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు రూ.11,500 పోగు చేశారు. మంగళవారం బాధిత కుటుంబసభ్యులకు నిర్మల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అందజేశారు.

గ్రామదేవతలకు పూజలు


గోదావరి జలాలను తీసుకెళ్తున్న రైతులు

బాసర: వర్షాలు కురువాలని మంగళవారం మండలకేంద్రంలోని రైతులు గోదావరి జలాలతో తీరాన ఉన్న శివాలయంతోపాటు గ్రామదేవతల ప్రతిమలకు అభిషేకం చేశారు. అంతకుముందు డప్పుచప్పుళ్ల నడుమ గోదావరి వద్దకు వెళ్లి పుణ్యస్నానాలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

దంత సంరక్షణపై అవగాహన

ఖానాపూర్: దంతాల సంరక్షణపై దృష్టి సారించి ఆరోగ్యం కాపాడుకోవాలని దంత వైద్యులు నితీశ్ రాజా, యోగితా మహాజన్ అన్నారు. మంగళవారం మండలంలోని రంగపేటలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో 120 మందిని పరీక్షించి పలువురికి మందులు అందించారు. వైద్యులు అఖిల్, భాగ్యలక్ష్మి, నాయకులు లక్ష్మణ్‌రావు, జలేందర్, జితేందర్, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్, లింగరెడ్డి తదితరులున్నారు.

పాఠశాలలు తనిఖీ

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ పంచాయతీ పరిధిలోని పలు పాఠశాలలను మంగళవారం కాంప్లెక్స్ హెచ్‌ఎం వాల్గొట్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్సీ కాలనీతోపాటు కొత్తవాడ, సుర్జాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు వెళ్లి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు దాడిశెట్టి శ్రీనివాస్, దాసరి నర్సయ్య, తదితరులున్నారు.

కార్యదర్శి భర్తపై ఫిర్యాదు

కడెం: మండలంలోని కొండుకూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ భర్త జితేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన దుంపల రాజేశ్ మంగళవారం ఎంపీడీవో అరుణకు, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై మాన్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. రాజేశ్ మాట్లాడుతూ ఇటీవల తన తండ్రి బుచ్చన్న మరణిస్తే తనకు ,తన తల్లికి తెలియకుండానే కార్యదర్శి అరుణ తన అన్న దుంపల బాబుకు డెత్ సర్టిఫికెట్ అందించిందని పేర్కొన్నారు. ఈవిషయమై మంగళవారం కార్యదర్శిని ప్రశ్నిస్తే ఆమె భర్త తనపై దాడికి యత్నించాడని ఆరోపించాడు.

ఘనంగా బోనాలు


లక్ష్మణచాందలో విద్యార్థుల విన్యాసం


బాసర : బోనాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని వాణి ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం బోనాల పండు నిర్వహించారు. విద్యార్థుల విన్యాసాలు అలరించాయి. హెచ్‌ఎం గంగాధర్ తదితరులు ఉన్నారు.

బాసర: మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పా ఠశాలలో మంగళవారం బోనాల పండుగ ని ర్వహించారు. ఈసందర్భంగా బోనం వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. హెచ్‌ఎం బడకల గంగారావు ఉపాధ్యాయులు జనార్దన్, శ్రీనివాస్, రాజేశ్వరి, శృతి, తది తరులు న్నారు.

పోచమ్మకు పూజలు

భైంసాటౌన్: శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా పట్టణంలోని గోపాల్‌నగర్ కాలనీలో భక్తులు పోచమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చందులాల్, ఆత్మ డైరెక్టర్ రాజేందర్, కాలనీవాసులు రాజేశ్వర్, మోహన్, వెంకట్రావు పటేల్, అవదూత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్


దిలావర్‌పూర్‌లో ర్యాలీ తీస్తున్న అధికారులు


నాయుడువాడలో బ్లీచింగ్ చల్లుతున్న సిబ్బంది

దిలావర్‌పూర్: సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం దిలావర్‌పూర్‌లో సీజనల్ వ్యాధులపై డీపీవో ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీడీఓ అరుణారాణి, ఎంపీవో గోవర్ధన్, ఏపీఎం సులోచన, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని నాయుడువాడ కాలనీలో రెండు డెంగీ కేసులు నమోదవగా మంగళవారం ఆ ఇళ్ల పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పరిసరాల్లో నిల్వనీటిని పారబోయించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్, జవాన్ రమేశ్, వైద్య శాఖ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని రాజూరా గ్రామంలో మంగళవారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. సిబ్బంది స్వప్న, స్పందన, నారాయణ, సుజాత, సారిక, గ్రామపెద్దలు చిన్నం రవీందర్, గడ్డం రవీందర్, లింగన్న, శ్రీదర్, మల్లేశ్ తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పీచరలో వైద్యశిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యురాలు ప్రత్యూష ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. శిబిరాన్ని ఎంపీవో అమీర్‌ఖాన్ పరిశీలించారు. హెచ్‌ఈవో హరికుమార్, సిబ్బంది సత్తమ్మ, శివకృష్ణ, కల్యాణి పాల్గొన్నారు.

తానూరు(ముధోల్): మండలకేంద్రంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. డ్రెయినేజీల్లోని చెత్త, పూడికను తొలగించి డంపింగ్‌యార్డుకు తరలించారు. పంచాయతీ ఈవో అన్వర్ అలీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కుంటాల: మండలవ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహించినట్లు వైద్యురాలు శృతిరెడ్డి పేర్కొన్నారు. జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలున్నవారికి మందులు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు సక్కుబాయి, సుజాత, సుచరిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. డ్రైడేలో భాగంగా గ్రామాల్లో ఎంపీడీవో వనజ, ఎంపీవో ఎంఏ రహీంఖాన్, కార్యదర్శులు, సిబ్బంది పర్యటించారు.

ఆపదలో మనల్ని కాపాడుకోవాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారి

సోన్: వరదలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు, భారీవర్షాలు, పిడుగులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మనల్ని మనం కాపాడుకుంటూ ఇతరులను రక్షించాలని జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం(ఎన్‌డీఆర్‌ఎఫ్) అధికారి వినీత్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని జాఫ్రాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌డీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆపదలో రక్షించుకునే పద్ధతులపై అవగాహన కల్పించారు. నీట మునిగిన వ్యక్తిని రక్షించే విధానం, రక్తం కారుతున్నప్పుడు, ఎముకలు విరిగినప్పుడు సత్వరం అందించే ప్రథమ చికిత్సలను వివరించారు. అగ్నిమాపక అధికారి శివాజీ, ఎంఈవో తొడిశెట్టి పరమేశ్వర్, డీటీ జ్యోతి, ఎంపీఓ ఖలీల్ హైమద్, ఆర్‌ఐ జ్ఞానేశ్వర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేవతి, జాతీయ విపత్తు రక్షణ దళం సభ్యులు, పాల్గొన్నారు.

ఘనంగా శీత్లాభవాని వేడుకలు


పెంబి: వేడుకలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్


బావాపూర్(ఆర్)లో నృత్యాలు చేస్తున్న మహిళలు

ఖానాపూర్: మండలంలోని బావాపూర్(ఆర్), సత్తన్‌పల్లి, సేవ్యానాయక్‌తండా, మేడంపల్లి తదితర గ్రామాల్లో మంగళవారం శీత్లాభవాని పండుగ నిర్వహించారు. తమ ఆరాధ్య దైవం శీత్లా భవానికి బంజారాలు పూజలు చేశారు. పంట లు,ప్రజలు, పశువులు బాగుండాలని మొ క్కుకున్నారు. అనంతరం సంప్రదాయ నృత్యాలు చేశారు.

పెంబి: మండలంలోని పెంబితాండ, ఇటిక్యాల్‌తాండ, లోతర్యతాండ, తాటిగూడ, పుల్గంపాండ్రి గ్రామాల్లో మంగళవారం బంజారాలు శీత్లా భవాని వేడుకలు నిర్వహించారు. వేడుకలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

తోటల సాగు లాభదాయకం

తానూరు: ఉద్యాన తోటల సాగు లాభదాయకమని భైంసా డివిజన్ ఉద్యానశాఖ అధికారి షేక్ జావిద్ పాషా అన్నారు. మంగళవారం మండలంలోని కోలూరు రైతువేదికలో ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలైన ఉల్లి, ఆయిల్‌పాం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లి పంటలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు వివరించారు. ఏఈవో అంబాదాస్ సిబ్బంది శేఖర్, క్లస్టర్ అధికారి యోగేశ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కడెం:మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్, పాండ్వపూర్, మద్దిపడగ గ్రామాల్లోని ఆయిల్‌పాం, బంతి తోటలను మంగళవారం ఉద్యాన క్లస్టర్ అధికారి ఎం.స్పందన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేసి ఉద్యాన పంటల సాగు బుక్‌లెట్లను అందజేశారు. ఉద్యాన పంటలను సాగుచేసే రైతులు వ్యవసాయ, ఉద్యాన అధికారులను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

లోకేశ్వరం: విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా బోధించాలని ఎంఈవో చంద్రకాంత్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వట్టోలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వినూత్న బోధన టీఎల్‌ఎం పద్ధతి, కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ కిచెన్‌గార్డెన్‌లో అన్ని కూరగాయలు, ఆకుకూరలు పండించాలన్నారు. విద్యార్థుల హాజరుశాతం పెంచేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆయన వెంట కన్కపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రభాకర్, హెచ్‌ఎం మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయుడు మెడాజీ మురళీధర్, సీఆర్పీ సునీత ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

నిర్మల్‌రూరల్: విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ రామ్‌గోపాల్ అన్నారు. మండలంలోని రత్నాపూర్ కాండ్లీ ఉన్నత పాఠశాలలో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ మోసాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. బ్యాంకింగ్ వ్యవస్థ, పొదుపు, బ్యాంకింగ్ కార్యకలాపాలు తదితర అంశాలను వివరించారు. భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు విజయ స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించి ఆదుకోవాలి

భైంసాటౌన్: ముంపునకు గురైన తమ ఇళ్లకు సంబంధించి అధికారులు సర్వే జరిపి తమకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కుభీర్ మండలం నిగ్వా గ్రామస్తులు కోరారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. 350 కుటుంబాలకు స్థలాలు కేటాయించకపోవడంతో ఆందోళన చెందుతున్నామని, అధికారులు చొరవ చూపి స్థలాలు కేటాయించాలని కోరారు. రఘురాం పాటిల్, సత్యనారాయణ, కిశోర్, గణేశ్, తదితరులున్నారు. కుభీర్ మండలం దొడర్నలో సర్వే నం .105లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేశారని.. తగు చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన బాబు, బాలు, సాయినాథ్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

హోర్డింగ్స్‌కు అడ్డున్నాయని..





జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల మధ్యలో ఉన్న డివైడర్లపై మున్సిపల్ అధికారులు ఏటా మొక్కలు నాటుతున్నారు. ఈ డివైడర్ల మధ్యలోనే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రచార హోర్డింగ్స్ ఏర్పాటు చేశారు. ఏపుగా పెరిగిన మొక్కలు హోర్డింగ్స్‌కు అడ్డుగా ఉంటున్నాయి. దీంతో కొమ్మలు నరికివేయాల్సిన సిబ్బంది.. మంగళవారం ఏకంగా చెట్లనే తొలగించడం చర్చనీయాంశమైంది. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

సంక్షిప్త వార్తలు

ఓటరు జాబితా రూపొందించాలి

కుంటాల: తప్పుల్లేకుండా ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని ఎంపీడీవో అల్లా డి వనజ, ఎంపీవో ఎంఏ రహీంఖాన్ పేర్కొన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కా ర్యాలయంలో ఓటరు జాబితాపై పంచా యతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించడతోపాటు మృతిచెందిన వారి ఓట్లను తొలగించాలని సూచించారు. సమావేశంలో పంచాయ తీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంత్‌నాందేవు మహరాజ్ పుణ్యతిథి

లోకేశ్వరం: మండలకేంద్రంలోని మేరు సంఘ భవనంలో సంత్ నాందేవు మహరాజ్ 675వ పుణ్యతిథిని మంగళవారం మేరు సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూజలు చేశారు. సాయినాథ్, గంగాధర్, ముత్యం, వెన్ను సాయన్న, శివకృష్ణ ఉన్నారు.

సీట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

నిర్మల్‌రూరల్: జిల్లాకేంద్రంలోని సోఫీనగర్ గురుకులంలో 8వ తరగతిలో ఖాళీగా ఉన్న రెండు సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డానియల్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 24న ఉదయం 11 గంటలకు పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా ప్రవేశం కల్పిస్తామని పేర్కొన్నారు.

రైతులను మోసం చేస్తే చర్యలు

కుంటాల: నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కమల్ సింగ్ హెచ్చరించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఫర్టిలైజర్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దుకాణాల్లో ఎరువులు, విత్తనాల వివరాలు, వాటి ధరల బోర్డు కన్పించేలా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీటీ నరేశ్‌గౌడ్, డీలర్లు పాల్గొన్నారు.

దాశరథి జయంతి

భైంసాటౌన్: పట్టణంలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మహాకవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బు చ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్, అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కుంటాల: కుంటాల సృజన విద్యానిలయం పాఠశాలలో దాశరథి కృష్ణమాచార్య జయంతి నిర్వహించారు. ప్రిన్సి పాల్ గంగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.